# కొనసాగుతున్న వలసల పర్వం

- బీఆర్‌ఎస్‌లోకి భారీగాచేరికలు
- గులాబీ గూటికి 600 మంది విపక్షాల కార్యకర్తలు
- దూకుడు పెంచిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన ముష్టిపల్లి కాంగ్రెస్ శ్రేణులు

కొల్లాపూర్,అక్టోబర్ 29 : కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గులాబీ గూటిలోకి చేరుటకు పల్లెలు కదులుతున్నాయి. రోజురోజుకు బీఆర్‌ఎస్‌లోకి వలసల పరంపర కొనసాగుతుంది. దీంతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌డ్డి దూకుడు పెంచారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు నెలరోజుల ముందు నుంచే వివిధ అభివృద్ధి పనులు, కార్యక్రమాల ప్రారంభోత్సవాలు చేస్తూనే ప్రజలతో ఎమ్మెల్యే బీరం మమేకమవుతూ ముందుకుసాగుతున్నారు. ప్రతిరోజు నియోజకవర్గంలో ఎదోరెండు మూడు గ్రామాల్లో బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ శ్రేణులు చేరుతూనే ఉన్నారు. ఆదివారం ఒక్కరోజే పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, పాన్‌గల్ మండలాల్లోని పలు గ్రామాల నుంచి సుమారు 600 మందికి పైగా ఎమ్మెల్యే బీరం సమక్షంలో గులాబీ గూటిలోకి చేరారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎన్నికల్లో గెలిచే సత్తా ఉన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌డ్డికే తామంతా సంపూర్ణ మద్దతంటూ గులాబీ జెండాకు జైకొట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి, మాజీమంత్రి జూపల్లికృష్ణారావు వర్గీయులు, ప్రత్యర్థి పార్టీల నాయకులు, ముఖ్యులనే లక్ష్యంగా ఎంచుకొని మాయమాటలతో ముగ్గులోకి దింపుతూ వారి స్థాయిని బట్టి కనీసం రూ.లక్షా నుంచి రూ.15లక్షల వరకు బేరసారాలు చేసి నజరానాలు అప్పగించి,తమ పార్టీలోకి చేరినట్లు స్కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పడం షురూ చేశారు. వారి మాయ మాటలకు మోసపోయి బీఆర్‌ఎస్‌ను వీడి ఆ తరువాత జ్ఞానోదయం చేసుకొని మళ్లీ అధికార పార్టీలోకి చేరుతున్నారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు తాము మోసపోయినట్లు వారు విచారం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడు మంచినీళ్లలా డబ్బులు వెదజల్లని ప్రత్యర్థి అభ్యర్థి, ఈ ఎన్నికల్లో చావో..రేవో తేల్చుకోవాలన్న సంకల్పంతో కుయుక్తులు పన్నుతున్నారు. గత మూడు రోజుల క్రితం పెద్దకొత్తపల్లి మండలం మారెడుమాన్‌దిన్నె గ్రామంలో 30 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు హస్తం పార్టీ నాయకుల మాయమాటలకు మోసపోయినట్లు గ్రహించి తీరా ఆదివారం మళ్లీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌డ్డి సమక్షంలో సొంత పార్టీలో చేరారు. అదే మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వార్డుసభ్యులతో పాటు కాంగ్రెస్‌కు చెందిన 50 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. అదే మండలం గంట్రావుపల్లి, బాచారం గ్రామాలకు చెందిన వివిధ కులసంఘాల నాయకులు, విపక్షాల కార్యకర్తలు 150 మంది బీఆర్‌ఎస్‌లోకి చేరారు. అలాగే పాన్‌గల్ మండలంలో జమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు 30మంది ఆ మండల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో గులాబీదండులోకి చేరారు. పెంట్లవెల్లి మండల కేంద్రానికి చెందిన 11వవార్డు సభ్యురాలితో పాటు పలువురు చేరారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థి, జూపల్లికృష్ణారావు హైదరాబాద్ ఓల్డ్ అల్వాల్‌లో శ్రీకృష్ణుడి గుడి భూమిని బ్యాంకులో తాకట్టుపెట్టి డబ్బులు తీసుకున్నట్లు అక్కడ భక్తులు చేస్తున్న నిరసన, ఆందోళనలు వివిధ చానెల్స్‌లో విస్తృతంగా ప్రచారం కావడంతో అధికారపార్టీని వీడి గతంలో వెళ్లిన వారు జ్ఞానోదయం చేసుకొని మళ్లీ సొంత( బీఆర్‌ఎస్) గూటికి చేరుకోవడంతో హస్తం పార్టీ నాయకులు కంగుతింటున్నారు. స్వార్థ రాజకీయ నాయకులు వద్దే వద్దు.. అభివృద్ధి చేసే హర్షన్నకే మా మద్దతంటూ గులాబీ జెండాకు జైకొడుతున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలిచిన ఐదేండ్లలో రెండేండ్లు కరోనా, ఈ మూడేండ్ల కాలంలో చేసిన వివిధ అభివృద్ధి పనులు ప్రజల కండ్ల ముందు కనబడుతుండడంతో పల్లె పల్లెనా గులాబీ జెండాకు జనం జైకొడుతున్నారు.

## విద్యుత్ స్తంభాలు తొలగింపుపై హర్షం

పెంట్లవెల్లి, అక్టోబర్ 29 : మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి ప్రమాదభరితంగా మారింది. ఈ విషయంపై కాలనీ వాసులు, సమీపంలోని దుకాణదారులు ఎన్నోమార్లు పంచాయతీ అధికారులకు, విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకపోయింది. దీంతో నమస్తేతెలంగాణ దృష్టికి తీసుకురావడంతో గత కొద్ది రోజుల కిందట ప్రమాదం జరిగితేనే.. స్పందిస్తారా.. అనేశీర్షికన ప్రచురించింది. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన వారు అధికారులపై మండిపడ్డారు. విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆదివారం స్తంభానికి మరమ్మతు చర్యలు చేపట్టారు. కాలనీవాసులు, ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోని దుకాణదారులు ఎమ్మెల్యే పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మైసమ్మ దేవతను దర్శించుకొన్న భక్తులు

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 29 : మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ దేవతను జిల్లా నలుమూల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మైసమ్మ దేవతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇటీవల దసరా సెలవులు ముగియడంతో భారీగా భక్తులు మైసమ్మ దేవతను సందర్శించుకున్నారు. దీంతో మైసమ్మ దేవస్థానం వారు భక్తులకు సరిపడా వసతులను కల్పించారు. ఆదివారం ఆదాయం పెరిగినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

పాన్‌గల్, అక్టోబర్ 29 : మండలంలోని శాగాపూర్ గ్రామానికి చెందిన పుట్టపాగ రాముడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్, మండల కోఆప్షన్ మెంబర్ హలీంపాషా ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి క్వింటా బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామస్వామికి ఎమ్మెల్యే బీరం నివాళి



రామస్వామి భౌతికకాయకంపై పుష్పగుచ్ఛం ఉంచుతున్న ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్, అక్టోబర్ 29 : ప్రమాదవశాత్తు ఇంట్లో కిందపడి హైదరాబాద్ దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందిన తెలంగాణ రాజకీయ జేఏసీ తాలూకా కన్వీనర్ కంటె రామస్వామి భౌతికకాయం పై ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఉంచి ఆదివారం నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖరాచారి,ఎల్ఐసీ పాషా తదితరులున్నారు.

## కాలువలో జమ్ముగడ్డి తొలగింపు



కాలువలో జమ్ముగడ్డిని తొలగిస్తున్న దృశ్యం

కోడేరు, అక్టోబర్ 29 : మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ8 కాల్వలో ఉన్న జమ్ముగడ్డిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తొలగించారు. పాన్‌గల్ మండలం రేమొద్దుల గ్రామం నుంచి కోడేరు మండలం సింగాయిపల్లి సింగాయిపల్లితండా, రేపల్లెవాడ, రాజాపూర్, రేకులపల్లితండా, మొండితండా, ఒప్పితండా, పాన్‌గల్ మండలం శాఖాపూర్, మాధవరావుపల్లి, గ్రామం వరకు ఉన్న డీ8 ఎంజేఆర్6 కాలువలో పేరుకుపోయిన జమ్ముగడ్డిని తొలగించారు. ఆదివారం రోజు రాజాపూర్ గ్రామంలోని 0కిలోమీటర్ నుంచి జమ్ములొల్ల వారి పొలం వరకు కాల్వలో ఉన్న జసమ్ముగడ్డిని తొలగింపు కాల్వ పూడికతీత పనులు చేశారు. ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో కాల్వలో ఉన్న జమ్ము గడ్డి, పూడికతీత పనులు చేస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేత వనపర్తి జిల్లా ఎంపీటీసీల సంఘం కన్వీనర్ సుబ్బయ్యయాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కవి వేదార్థంను సన్మానించిన సాహితీ సంస్థలు



మధుసూదనశర్మను సన్మానిస్తున్న సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నందిని సిద్దారెడ్డి

కొల్లాపూర్, అక్టోబర్ 29 : మండలంలోని ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన కవి, రచయిత, తెలుగు భాషోపాధ్యాయులు వేదార్థం మధుసూదనశర్మ చేసిన రచనలు, తెలుగు భాషకు చేస్తున్న సేవలకు గుర్తించి శనివారం రాత్రి హైదరాబాద్‌లో పలు సాహితీ సంస్థల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అట్టెం దత్తయ్య సంపాదకత్వంలో వెలువడిన సారాంశం వ్యాస సంపుటిలో ఆచార్య మడుపు కులశేఖరరావు, డా.ఎస్‌జీ రామానుజచార్యులు రచించిన సిద్ధాంత గ్రంథాలపై మధుసూదనశర్మ వ్యాసాలు రాసినందుకు శనివారం రాత్రి హైదరాబాద్‌లో తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ మొదటి అధ్యక్షుడు డా.నందినీ సిద్దారెడ్డితో పాటు వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు ఘనంగా సన్మానించారు. అలాగే చిమ్మపూడి ఫౌండేషన్ సంస్థకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్ర సంచాలకులుగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు తెలుగు భాషపై మక్కువతో తెలుగు పద్య మాధుర్యాన్ని విద్యార్థులకు పంచేందుకు అనేక రకాల పోటీలు మధుసూదన శర్మ నిర్వహించారు. దీంతో రాజధానిలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా.నందమూరి తారకరామారావు కళామందిరంలో ఆ సంస్థ చతుర్థవా సందర్భంగా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేవీ రమణాచారి, దూరదర్శన్ కేంద్రం పూర్వ సంచాలకులు మధుసూదన్‌రావు, చిమ్మపూడి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీరామమూర్తి తదితరులు ఘనంగా సన్మానించారు. తన రచనలను గుర్తించి ఇలా సత్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సన్మాన గ్రహిత మధుసూదనశర్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు సాగిక మాలకరశర్మ,నిత్యానందరావు, ఎస్,రఘు, రెడ్డిశ్యామల పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో నాటి విద్యార్థులు గురువులు

కోడేరు, అక్టోబర్ 29 : మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–1999 సంవత్సరం పదో తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించా రు. ఆదివారం స్థానిక జెడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించి గురువులను ఘనంగా సన్మానించారు. నాటి గరువులైన దొరస్వామి, ప్రభాకర్‌రెడ్డి, విష్ణు, రాంరెడ్డి, దేవేందర్ ఆహ్వానించి శాలువాలు పూల మాలతో ఘనంగా సన్మానించారు. సమ్మేళనంలో ప్రతిఒక్కరు తమ బాల్యదశలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.